# విద్య, ఉద్యోగ సమాచారం

## సౌత్ ఈస్ట్ సెంట్రల్ రైల్వే, నాగ్‌పూర్‌లో 1,007 అప్రెంటిస్‌లు

**సౌత్** ఈస్ట్ సెంట్రల్ రైల్వే నాగ్‌పూర్ డివిజన్, మోతిబాగ్ వర్క్‌షాప్(నాగ్‌పూర్)లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి అప్రెంటిస్‌ల ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం ఖాళీల సంఖ్య:** 1,007.

» **ట్రేడులు:** ఫిట్టర్, కార్పెంటర్, వెల్డర్, పీవోపీఏ, ఎలక్ట్రీషియన్, స్టెనోగ్రాఫర్, ప్లంబర్, పెయింటర్, వైర్‌మ్యాన్, ఎలక్ట్రానిక్స్ మెకానిక్, డీజిల్ మెకానిక్, మెషినిస్ట్, టర్నర్ తదితరాలు.

» **అర్హత:** కనీసం 50 శాతం మార్కులతో పదో తరగతి ఉత్తీర్ణులవ్వాలి. సంబంధిత ట్రేడ్‌లో ఐటీఐ ఉత్తీర్ణులై ఉండాలి.

» **వయసు:** 05.04.2025 నాటికి 15 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి.

» **ఎంపిక విధానం:** మెట్రిక్యులేషన్, ఐటీఐ పరీక్ష మార్కుల ఆధారంగా ఎంపికచేస్తారు.

» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.

» **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 04.05.2025.

» **వెబ్‌సైట్:** **https://secr.indianrailways.gov.in**

## ఎన్‌పీసీఐఎల్‌లో 122 అప్రెంటిస్‌లు

**తమిళనాడు** రాష్ట్రం చెంగల్పట్టు జిల్లాలో ఉన్న న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్(ఎన్‌పీసీఐఎల్)లో ట్రేడ్, డిప్లొమా, గ్రాడ్యుయేట్ అప్రెంటిస్‌ల ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం ఖాళీల సంఖ్య:** 122.

» **ఖాళీల వివరాలు:** ట్రేడ్ అప్రెంటిస్‌లు-92, డిప్లొమా అప్రెంటిస్‌లు-14, గ్రాడ్యుయేట్ అప్రెంటిస్‌లు-16.

» **ట్రేడులు:** ఫిట్టర్, మెషినిస్ట్, టర్నర్, వెల్డర్, మెకానికల్, ఎలక్ట్రీషియన్, ప్లంబర్, ఎలక్ట్రానిక్ మెకానిక్, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్, కార్పెంటర్, కంప్యూటర్ ఆపరేటర్, మెకానికల్ తదితరాలు.

» **విభాగాలు:** ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్, సివిల్, హ్యూమన్ రిసోర్సెస్, కాంట్రాక్ట్స్ అండ్ మెటీరియల్ మేనేజ్‌మెంట్, ఫైనాన్స్ అండ్ అకౌంట్స్, హెచ్‌పీయూ, కెమికల్ ల్యాబ్.

» **అర్హత:** సంబంధిత విభాగంలో ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.

» **వయసు:** 30.04.2025 నాటికి ట్రేడ్ అప్రెంటిస్‌కు 18 నుంచి 24 ఏళ్లు, డిప్లొమా అప్రెంటిస్‌కు 18 నుంచి 25 ఏళ్లు, గ్రాడ్యుయేట్ అప్రెంటిస్‌కు 18 నుంచి 26 ఏళ్ల మధ్య ఉండాలి.

» **స్టైపెండ్:** నెలకు ట్రేడ్ అప్రెంటిస్‌కు రూ.7,700 నుంచి రూ.8,050,డిప్లొమా అప్రెంటిస్‌కు రూ. 8000, గ్రాడ్యుయేట్ అప్రెంటిస్‌కు రూ.9000.

» **శిక్షణా కాలం:** ఏడాది.

» **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తును డిప్యూటీ మేనేజర్(హెచ్ఆర్ఎం), న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, మద్రాస్ అటామిక్ పవర్ స్టేషన్, కల్పకం, తమిళనాడు చిరునామకు పంపించాలి.

» **దరఖాస్తులకు చివరితేది:** 30.04.2025.

» **వెబ్‌సైట్:** **https://npcilcareers.co.in**

## సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో సూపర్‌వైజర్ పోస్టులు

**సివాన్**(బీహార్) రీజియన్‌లో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో బిజినెస్ కరస్పాండెంట్ సూపర్‌వైజర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 06.

» **పోస్టుల వివరాలు:** సివాన్-02, సరన్-03, గోపాల్‌గంజ్-01.

» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో బీటెక్/బీఈ, ఎంఎస్సీ, ఎంబీఏ, పీజీడీఎం, ఎంసీఏ ఉత్తీర్ణులవ్వాలి. వయసు: 21 నుంచి 65 ఏళ్లు ఉండాలి.

» **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తును ఫస్ట్ ఫ్లోర్, పటేల్ చౌక్, హెచ్‌పీవో దగ్గర, సివాన్, పిన్-841226 చిరునామకు పంపించాలి.

» **దరఖాస్తులకు చివరితేది:** 15.04.2025.

» **వెబ్‌సైట్:** **http://centralbankofindia.co.in**